# ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులను సస్పెండ్ చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**
**టి. రామక ృష? డిమాండ్**

**అస్త్రం, శేర్లింగంపల్లి :** చంద్ర నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యులు, శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి టి. రామక ృష? డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. అయితే చంద్ర నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో 44 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై ఆస్పత్రిపాలవడం అత్యంత దురద ృష్టకరమని అన్నారు. ఘటన జరిగి రెండు రోజులు గడిచినా ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించిన టి. రామక ృష? మాట్లాడుతూ పాఠశాలలో ఆహారం అక్షయపాత్ర ద్వారా సరఫరా అవుతోందా? లేక అక్కడే వంట చేస్తున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కోటి ఆశలతో తమ పిల్లలను బడికి పంపుతారని, నాణ్యమైన విద్యతో పాటు భద్రమైన ఆహారం అందుతుందని నమ్మకం పెట్టుకుంటారని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఎంఈఓ, స్కూల్ ప్రిన్సిపాల్ తక్షణమే తమ పదవుల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు




తెలంగాణలో పలుచోట్ల జరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గ చర్యగా, బాధాకరంగా ఉందని టి. రామక ృష? అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ ఉపాధ్యక్షులు తుపాకుల రాములు, బి. నారాయణ, శేర్లింగంపల్లి సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్. కొండలయ్య, డీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్

**సామాన్యుడి అస్త్రం జనగామ** చెన్నోజు గాయత్రి నాలుగవ నెల పురస్కరించుకొని తల్లిదండ్రులు చెన్నోజు అనిత శ్రవణ్ చారి కుటుంబ సభ్యులు శ్రవణ్ పర్వతం శారద రమేష్ డాటర్ ఆఫ్ సాహితి రమేష్ సాహితి జనగామ జిల్లా హాస్పిటల్ లో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా సమర్పణ చేసి తమ కూతురి నాలుగో నెల సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన చెన్నోజు అనిత శ్రవణ్ చారి కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ సందర్భే ఏదైనా పెళ్లి రోజు పుట్టినరోజు సందర్భంగా ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి




భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామ స్థాయి పట్టణ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో ప్రజలు యువత భాగస్వాములు కావాలని సమాజంలో మనలా జీవిస్తున్న నిరాశ్రయులకు మతిస్థిమితం లేని వారికి




అనాథలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు, పల్ల కమల్, పల్లె హరీష్,ఎండి అఫ్రోచ్ ,ఎండి యాకూబ్, కొయ్యోడా విశ్వ నాని గోల్కొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారుల

# వీక్ష పుట్టినరోజు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆసుపత్రి యందు మహా అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** వీక్ష పుట్టినరోజు సందర్భంగా పెద్దమ్మ పెద్దనాన్న శ్రీమతి శ్రీ బుస సౌమ్య సంపత్ జనగామ మాతా శిశు ఆసుపత్రి యందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మాత ృమూర్తులకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా వీక్ష పుట్టినరోజు వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న వీక్ష చిట్టి తల్లికి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు సందర్భే ఏదైనా కానీ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచనలో భారతదేశంలో ఆకలి



చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా నిరాశ్రయులకు అనాథలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడాలని ప్రజలు యువత మీ మీ గ్రామ స్థాయి పట్టణ




స్థాయిలో ఏకతాటిపై సామాజిక సేవా కార్యక్రమాలు చేసి నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు

## భారతీయ జనతా పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీ సద్ది సోమిరెడ్డి కి ఘన విజయాన్ని ఆకాంక్షిస్తూ నిరుపేద కుటుంబాల పిల్లలకు మహా అల్పాహారం అందించారు

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లా, బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం భారతీయ జనతా పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీ సద్ది సోమిరెడ్డి కి ఘన విజయాన్ని ఆకాంక్షిస్తూ జనగామలో గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల పిల్లలకు మహా అల్పాహారం అందించి మానవత్వాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు గారు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో అనునిత్యం సేవ చేస్తున్న అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు చేస్తున్న జిల్లా కేంద్రము లో దాతలు తెలియజేయడం జరిగిందని



కొనియాడారు అల్పాహారం కోసం చేసిన చిన్న సహాయం ఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్



ప్రతినిధులు పండుగ నరేష్, గుగులోతు ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

**అభివ ృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా: ప్రణవ్**

**సామాన్యుడి అస్త్రం వీణవంక :** వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూకుడు కొనసాగుతోంది. అభివ ృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించగా, గ్రామస్థులు కాంగ్రెస్ నాయకత్వానికి ఘన స్వాగతం పలికారు. శనివారం రోజున హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వీణవంక మండల పరిధిలోని బేతిగల్, కనపర్తి, వలాపూర్, నర్సింగపూర్, కిష్టంపేట, గంగారం, చల్లూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో, మంగళహారతులతో, బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివ ృద్ధిని ప్రధానంగా తీసుకుని, పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు సాగుతోందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివ ృద్ధి నిధులు వరదలా వస్తాయని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప అభివ ృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నర్సింగపూర్ వీణవంక రోడ్ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆ రహదారి నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని గుర్తుచేశారు. దీన్ని బట్టి పని చేసే వారు ఎవరో, మాయమాటలు చెప్పే వారు ఎవరో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఓడినా, గెలిచినా ప్రజల పక్షానే ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తో రవీందర్ యాదవ్ భేటీ

**– హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా సమావేశం**
**– వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రాబోతుందని వివరించిన రవీందర్ యాదవ్**
**– కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా**

**అస్త్రం, హైదరాబాద్ :** ఉత్తర్ ప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తో శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం నాడు ఉదయం ఆయనను కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు. రవీందర్ యాదవ్ తో కొద్దిసేపు ముచ్చటించారు. అలాగే రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏఐ సమ్మిట్ లోనూ పాల్గొనాలని కోరగా, రవీందర్ యాదవ్ ఆయనతో కలిసి



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు క ృష?డి ప్రతిమను అందించారు. శాలువాతో అఖిలేష్ యాదవ్ ను సత్కరించారు. ముఖ్యంగా తెలంగాణలో భారాస అధికారంలోకి రాబోతున్నట్లుగా రవీందర్ యాదవ్ అఖిలేష్ యాదవ్ కు వివరించినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అభివ ృద్ధి తెలంగాణ ప్రజలకు కనిపిస్తుందని, కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలనను గ్రేటర్ ప్రజలు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చూపిస్తారని స్పష్టం చేశారు. రానుంది భారాస పాలన అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ బలోపేతం




**అస్త్రం, శేరిలింగంపల్లి :** నియోజకవర్గం, శేరిలింగంపల్లి డివిజన్‌లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, మల్లారెడ్డి, సంగా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అల్లావుద్దీన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ రవి యాదవ్ నాయకత్వంలో శేరిలింగంపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌ను మూడు డివిజన్లుగా విభజించిన నేపథ్యంలో, మూడు డివిజన్లలోనూ బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని, డివిజన్ కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి రవి యాదవ్‌కు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కట్టుబాటుతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డా. రవికుమార్ యాదవ్, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సంతోష్ ముదిరాజ్, బల్రాజ్ గౌడ్, ఎం.డి. గౌస్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కొత్త విద్యా శాఖ అధికారి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాడేరు మండల విద్యాధికారి మోరీ, జాన్

**"గిరిజన ప్రాంతాల్లో విద్యా వికాసం మా ప్రధాన లక్ష్యం" డీఈఓ కె. రామక ృష? రావు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన విద్యాశాఖ అధికారి కె. రామక ృష? రావును శనివారం పాడేరు మండల విద్య శాఖ అధికారి మోరీ, జాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛ్ఛం అందించి, దుస్తులవేసి ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యా రంగ పురోగతిపై వివిధ అంశాలను ఈ సందర్భంగా నాయకులు సమగ్రంగా చర్చించారు. మండలంలో పాఠశాలల ప్రస్తుత పరిస్థితులు, విద్యార్థుల హాజరు శాతం, నాణ్యమైన బోధన అందుబాటు, ఉపాధ్యాయుల పనితీరు మెరుగుదల వంటి ముఖ్యాంశాలు సమావేశానికి కేంద్రబిందువయ్యాయి. డీఈఓ కె. రామక ృష? రావు మాట్లాడుతూ "అల్లూరి జిల్లా ప్రత్యేక గిరిజన ప్రాంతం. ఇక్కడ విద్యను ప్రతి ఇంటికీ చేరవేయడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఈ ప్రాంతాన్ని విద్యా



రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టగలం" అని గట్టిగా పేర్కొన్నారు. అలాగే, పాఠశాలల శిక్షణా ప్రమాణాల పెంపు, విద్యార్థుల నేర్పు స్థాయి అంచనా కార్యక్రమాలు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణలు, పథకాల అమలు పర్యవేక్షణను వేగవంతం చేయాలని సూచించారు. డిజిటల్ లెర్నింగ్ వనరుల విస్తరణ, మౌలిక వసతుల బలోపేతం పై కూడా ఆయన ప్రత్యేక ద ృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. కొత్త డీఈఓకి శుభాకాంక్షలు తెలియజేసిన మండల విద్యాధికారి మోరీ, జాన్ తదితరులు "మండల విద్యా రంగ అభివ ృద్ధికి మా వంతు సహకారం సంపూర?ంగా అందిస్తాం" అని హామీ ఇచ్చారు.

